
05-02-2025
బుధవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 143 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



# 56% ఉన్న బీసీలకు తగిన గౌరవం ఇస్తాం

## కులగణన సర్వేపై సీఎం రేవంత్ రెడ్డి



దేశంలో బలహీనవర్గాలకు సంబంధించి ఇప్పటి వరకు సహేతుకమైన సమాచారం లేదని, దీంతో రిజర్వేషన్లు అమలు చేసే క్రమంలో ఇబ్బందులు తలెత్తుతున్న పరిస్థితి ఉందన్నారు. 1931 తరువాత భారతదేశంలో ఇప్పటి వరకు బలహీన వర్గాల సంఖ్య ఎంతో తేల్చలేదని అన్నారు. జనాభా లెక్కల్లోనూ బలహీనవర్గాల లెక్కలు పొందుపరచలేదని, అందుకే భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ రాష్ట్రంలో కులగణన చేస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. కులగణన ప్రక్రియను పూర్తి చేసి ఇవాళ నివేదికను సభలో ప్రవేశపెట్టామని అన్నారు.

...మిగతాది 2 లో

## మహాకుంభమేళాకు ప్రధాని మోదీ

ఉత్తరప్రదేశ్ లో అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళ జరుగుతున్న విషయం తెలిసిందే. దేశ విదేశాల నుంచి ఎంతో మంది భక్తులు ఈ వేడుకలో పాల్గొని గంగా, యమునా, సరస్వతీ నదుల త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలను ఆచరిస్తున్నారు. ఈ సందర్భంగా ఈనెల 5వ తేదీన భారత ప్రధాని మోదీ మహాకుంభమేళాను సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని రాక కోసం యూపీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానమంత్రి నేడు ఉదయం 10 గంటలకు మహా కుంభమేళాకు చేరుకుంటారు. ఇక్కడి నుండి ఆయన అరయిల్ ఘాట్ నుండి పడవ ద్వారా సంగం వెళ్తారు. ప్రధాని మోదీ ప్రయాగ్‌రాజ్‌లో దాదాపు గంటసేపు ఉంటారు. నేడు బుధవారం ఉదయం 10 గంటలకు ఆయన ప్రత్యేక విమానంలో బమ్రౌలి విమానాశ్రయానికి చేరుకుంటారు. దీని తరువాత, మూడు ఆర్మీ హెలికాప్టర్లు అరయిల్‌లోని డిపిఎస్ గ్రౌండ్‌లోని హెలిప్యాడ్ దిగుతారు, అక్కడి నుండి కారులో విఐపి జెట్టీకి వెళ్తారు. అక్కడి నుండి నిషాదరాజ్ సంగమంలో స్నానం చేయడానికి క్రూయిజ్ ద్వారా వెళ్తారు.



## సూర్యప్రభవాహనంపై శ్రీ కోదండరామస్వామి కటాక్షం

**జయభేరి, తిరుపతి :**

తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉదయం సూర్యప్రభవాహనంపై స్వామివారు భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాతంలో మేల్కొలిపి, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 10 నుండి 11 గంటల వరకు సూర్యప్రభవాహనంపై శ్రీ కోదండరామస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. అదేవిధంగా రాత్రి 7 నుండి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మాది ముగ్గురు సభ్యుల వ్యవస్థ

### ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చేసిన ఆరోపణలను తిప్పికొట్టిన ఇసి



**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:**

ఎన్నికల కమిషన్ (ఇసి)ని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) రాజీవ్ కుమార్ నడుపుతున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చేసిన ఆరోపణలను ఇసి మంగళవారం తిప్పికొట్టింది. తమది ముగ్గురు సభ్యుల సంస్థ అని ఇసి సుస్పష్టం చేసింది. ఢిల్లీ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్‌ను అపఖ్యాతి పాలుజేయడానికి ఆప్ 'పదే పదే ఉద్దేశపూర్వకంగా పాల్పడుతున్న ఒత్తిడి ఎత్తుగడలను' తాము ఉమ్మడిగా గమనించామని ఇసి తెలియజేసింది. ఇసి ఏక సభ్య సంస్థ అనే అభిప్రాయాన్ని సృష్టిస్తున్నారని కమిషన్ విమర్శించింది. 'రాజ్యాంగబద్ధమైన సంయమనం పాటించాలని తాము నిర్ణయించుకున్నామని, అటువంటి విమర్శలను తెలివిగా దిగమింగుకుంటున్నామని, అటువంటి నిందారోపణలకు ప్రభావితం

...మిగతాది 2 లో



## పడిన కష్టానికి ప్రతిఫలం దక్కింది

త్రిష

అండర్ 19 ఉమెన్స్ మహిళా క్రికెట్ లో ఆల్‌రౌండ్ ప్రతిభతో అదరగొట్టిన తెలంగాణ స్టార్ ప్లేయర్ గొంగిడి త్రిష ఇవాళ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా త్రిష ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాము పడిన కష్టానికి నేడు సరైన ప్రతిఫలం లభించినట్లుగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఇకపై మరింత కష్టపడి సీనియర్ జట్టులో చోటు సాధించడమే తన లక్ష్యమని చెప్పారు. తన ప్రతి విజయంలో నాన్న ఉన్నారన్నారు...

## ప్రభుత్వ పథకాల పక్కా అమలుకు అభిప్రాయ సేకరణ

- లబ్ధిదారుల నుంచి సేకరించిన సర్వే ఫలితాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- పథకాల అమలులో ఏ స్థాయిలో కూడా సిబ్బంది, ఉద్యోగుల అలసత్వం కనిపించకూడదన్న సిఎం చంద్రబాబు



2 లో



## కొరడా ఝుళిపిస్తున్న ట్రంప్

**జయభేరి, న్యూయార్క్, ఫిబ్రవరి 4:**

ట్రంప్ కెనడా, మెక్సికో, చైనా దేశాలపై అదనపు సుంకాల కొరడాను ఝళిపిస్తున్నారు. అధికారంలోకి వస్తే అక్రమ

...మిగతాది 2 లో

## ఎన్నికలకు వ్యూహకర్తలు అనివార్యమేనా..?

2 లో



## రూపాయికి ఏమైంది

**జయభేరి, ముంబై, ఫిబ్రవరి 4:**

అమెరికన్ డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి చారిత్రాత్మక క్షీణతను చవి చూసింది, మొదటిసారిగా రూ. 87 స్థాయికి పైగా పతనమైంది. కరెన్సీ

...మిగతాది 2 లో

jayabheridaily.com

# ఎన్నికలకు వ్యూహకర్తలు అనివార్యమేనా..?

**ఎన్నికలు జరుగుతున్నాయంటే వ్యూహకర్తల అవసరం ప్రతి పార్టీకి ఉంటుంది. రాజకీయాల్లో డక్కామొక్కీలు తిన్న పార్టీ అధినేతలు, అనుభవం, వ్యూహాలలో పేరున్న వారు కూడా ఎన్నికల వ్యూహకర్తలపైనే ఆధారపడుతున్నారు. అంటే వీరి ప్లానింగ్ సక్రమంగా లేకనా? జనం నాడి గతంలో మాదిరిగా పట్టుకోలేకపోతున్నారా? జనరేషన్ గ్యాప్ తో ఈ సమస్య వచ్చిందా? అన్న ప్రశ్నలు పక్కన పెడితే ఎన్నికల్లో అన్ని పార్టీలకూ స్ట్రాటజిస్టుల అవసరం మాత్రం ఉందని అంటున్నారు.**



వందల కోట్ల రూపాయలు వెచ్చించడానికి కూడా పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశంలోని అన్ని పార్టీల పరిస్థితి అలాగే ఉంది. పశ్చిమ బెంగాల్ లోమమత బెనర్జీ కూడా శాసనసభ ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ ను ఎన్నికల వ్యూహకర్తగా నియమించుకుని మూడోసారి విజయం సాధించారు.గతంలో నేతలు ఒక అంచనా వేసేవారు. నియోజకవర్గాల వారీగా నేతలను ఎంపిక చేసేవారు. దానికి అనేక పద్ధతులను పాటించేవారు. సామాజిక వర్గంతో పాటు ధనంతో పాటు పట్టు నేతలకు ఉందా? అని పరిశీలన చేసి టిక్కెట్లు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు జనం మూడ్ మారింది. ప్రజలు ఏం కోరుకుంటున్నారు? ఎవరిని తమ నేతగా భావిస్తున్నారో తెలియని పరిస్థితి ఉంది. సంక్షేమ పథకాలతో పాటు చేసిన అభివృద్ధి కూడా ఏ మాత్రం పనిచేయడం లేదని గతకొన్ని ఎన్నికల ఫలితాలు తేల్చిచెప్పాయి. జనం మూడ్ ను బట్టి అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది. అది ఒక్కరి వల్ల కాదు. అందుకు టీం అవసరం. సర్వేలు అంతే ముఖ్యం. జనాభిప్రాయానికి అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చేస్తే అధికారానికి దగ్గరవుతామన్న నమ్మకం ఇటీవల పార్టీ నేతల్లో పెరిగిపోయింది. అందుకే ఎన్నికల వ్యూహకర్తలకు డిమాండ్ పెరిగిపోయింది. ప్రశాంత్ కిషోర్ అందుకున్న వరస విజయాల తర్వాత ఈ ట్రెండ్ మరింత ఎక్కువయింది. తెలుగు రాష్ట్రాల ఎన్నికలను కూడా పరిశీలిస్తే ఇది మరింత అర్థమవుతుంది.2024 ఎన్నికల్లో రాబిన్ శర్మ తెలుగుదేశం పార్టీకి ఎన్నికల వ్యూహకర్తగా పనిచేశారు. ఇక ప్రశాంత్ కిషోర్ టీం నుంచి వచ్చిన రుషిరాజ్ ఐప్యాక్ టీంకు సారథ్యం వహించి వైసీపీ వ్యూహకర్తగా నిలిచారు. రాబిన్ శర్మ షో టైమ్, రుషిరాజ్ ఐప్యాక్ టీంలతో తాముచేయాల్సిందంతా చేశారు.అభ్యర్థులఎంపిక నుంచి సోషల్ మీడియాలో ప్రత్యర్థిపార్టీలపై విమర్శలు, సొంత పార్టీ మ్యానిఫేస్టోను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి పనులు చేశారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో రాబిన్ శర్మ ఏక్ నాథ్ షిండే కోసం, నరేష్ అరోరా అజిత్ పవార్ కోసం పనిచేశారు. రెండుపార్టీలను విజయం వైపు నడిపించారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ తరుపున సునీల్ కనుగోలు పనిచేశారు. కానీ ఫలితం కనిపించ లేదు. తెలంగాణ, కర్ణాటక ఎన్నికల్లో సక్సెస్ అయిన సునీల్ కనుగోలు మహారాష్ట్ర ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీకి అధికారాన్ని సాధించిపెట్టలేకపోయారు. అంతెందుకు ఎంతమందినో ముఖ్యమంత్రులను చేసి, దేశంలోనే వ్యూహకర్తగా పేరున్న ప్రశాంత్ కిషోర్ మొన్నటి ఉప ఎన్నికల్లో బీహార్ లో తమ పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపి గెలిపించుకోలేకపోయారు.నరేష్ అరోరా టీం గత ఎన్నికల్లో నెల్లూరు వైసీపీఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి పనిచేసినా అనుకూల ఫలితం రాలేదు. అంటే ఒక విషయం మాత్రం అర్థమవుతుంది. కేవలం వ్యూహకర్తలతోనే గెలవాలనుకుంటే కుదరదని కూడా ఎన్నికల ఫలితాలు తేల్చిచెప్పాయి. అలాగే వ్యూహకర్త లేకుండా ఎన్నికలకు వెళ్లడం కూడా కష్టమే.గతంలో ఎవరూ ఎన్నికల వ్యూహకర్తలను నియమించుకో లేదు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండుసార్లు కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చినప్పుడు ఎన్నికల వ్యూహకర్తలను నియమించుకోలేదు. అలాగే చంద్రబాబు నోటి నుంచి కూడా 2009 ఎన్నికల వరకూ ఎన్నికల వ్యూహకర్త అనే మాట వినిపించేది కాదు. కానీ వైఎస్ జగన్ వైసీపీ పెట్టిన తర్వాత, లోకేష్ టీడీపీలో క్రియాశీలం అయిన తర్వాత మాత్రమే స్ట్రాటజిస్ట్ ల ప్రభావం పెరిగిపోయింది. వారి మాటకు విలువ ఎక్కువయింది. టిక్కెట్ల దగ్గర నుంచి అన్ని వారు చెప్పినట్లే నడుచుకుంటున్నారు. కానీ వ్యూహకర్తల వల్ల కూడా ఎక్కువ సార్లు గెలిచింది లేదు. మొత్తం మీద ఏపీలో వ్యూహకర్తల కల్చర్ మొదలయిన నాటి నుంచి వారి చేతుల్లోకే పార్టీ అధినేతలు వెళ్లిపోయినట్లే కనిపిస్తుంది. మరో వైపు బిహార్ ఉప ఎన్నికల్లో పోటీ చేసిన 'ఎన్నికల వ్యూహకర్త' ప్రశాంత్ కిషోర్ కు చెందిన పార్టీ 'జన్ సురాజ్' అన్ని స్థానాల్లోనూ ఓడిపోయింది. నాలుగు స్థానాల్లో పోటీ చేస్తే, మూడింటిలో డిపాజిట్లు కోల్పోయింది. ఈ ఓటమిపై ప్రశాంత్ కిషోర్ స్పందించారు.ఎన్నికల ఫలితాలు వెలువడిన కొద్దిసేపటికి పాట్నాలో విలేకరులతో మాట్లాడిన ప్రశాంత్ కిశోర్ .. తమ పార్టీ పోటీ చేసిన నాలుగు స్థానాల్లో పోలైన మొత్తం ఓట్లలో 10 శాతం ఓట్లను గెలుచుకున్నామని తెలిపారు. అయితే వీటిలో మూడు స్థానాల్లో రాష్ట్రీయ జనతాదళ్ ఓటమి చెందడంలో తమ పార్టీ పాత్ర ఉందన్న వాదనను ఆయన తోసిపుచ్చారు. ''ఆర్జేడీ 30 ఏళ్ల పార్టీ. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి కుమారుడు మూడో స్థానంలో నిలిచాడు. అందుకు జన్ సూరజ్ ను తప్పుపట్టవచ్చా? బెలాగంజ్ లో ముస్లిం ఓట్లన్నీ జనతాదళ్ యునైటెడ్ అభ్యర్థికే పడ్డాయి. ఇమామ్ గంజ్ లో జన్ సురాజ్ ఎన్డీయే ఓట్లను చీల్చింది. లేదంటే కేంద్ర మంత్రి జితన్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా విజయావకాశాలు ఎక్కువగా ఉండేవి'' అని ప్రశాంత్ కిశోర్ వివరించాడు. రిజర్వ్డ్ స్థానం అయిన ఇమామ్ గంజ్ లో జితన్ మాంఝీ కోడలు దీప ఆర్జేడీ అభ్యర్థిని 6 వేల కంటే తక్కువ ఓట్ల తేడాతో ఓడించారు. జన్ సురజ్ అభ్యర్థి జితేంద్ర పాశ్వాన్ 37 వేల పైచిలుకు ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు.నాలుగు సీట్లలో మూడింటిలో జన్ సురాజ్ అభ్యర్థులు మొత్తం ఓట్లలో ఆరో వంతు కంటే తక్కువ ఓట్లు సాధించి డిపాజిట్లు కోల్పోయారు. ఈ విషయంపై ప్రశాంత్ కిశోర్ స్పందిస్తూ.. ''అది ఆందోళన కలిగించే విషయం కాదు. ఇంతకాలం బీహార్ ను పరిపాలించినప్పటికీ, రాష్ట్ర వెనుకబాటుతనాన్ని అంతం చేయడంలో ఎన్డీయే విఫలం కావడం ఆందోళన కలిగించే విషయం'' అన్నారు. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో జన్ సురాజ్ ఒంటరిగా పోటీ చేస్తుందని, మొత్తం 243 స్థానాల్లో పోటీ చేస్తుందని చెప్పారు.

# 56% ఉన్న బీసీలకు తగిన గౌరవం ఇస్తాం



- కులగణన సర్వేపై సీఎం రేవంత్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 4:**

తెలంగాణ అసెంబ్లీ సమావేశం కొనసాగుతోంది. కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై చర్చ మొదలైంది. సామాజిక, ఆర్థిక సర్వే నివేదికలు ఉభయసభల ముందుకు తీసుకొచ్చింది ప్రభుత్వం. కులసర్వే 2024 నివేదికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో బలహీనవర్గాలకు సంబంధించి ఇప్పటి వరకు సహేతుకమైన సమాచారం లేదని, దీంతో రిజర్వేషన్లు అమలు చేసే క్రమంలో ఇబ్బందులు తలెత్తుతున్న పరిస్థితి ఉందన్నారు. 1931 తరువాత భారతదేశంలో ఇప్పటి వరకు బలహీన వర్గాల సంఖ్య ఎంతో తేల్చలేదని అన్నారు. జనాభా లెక్కల్లోనూ బలహీనవర్గాల లెక్కలు పొందుపరచలేదని, అందుకే భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ రాష్ట్రంలో కులగణన చేస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. కులగణన ప్రక్రియను పూర్తి చేసి ఇవాళ నివేదికను సభలో ప్రవేశపెట్టామని అన్నారు. ప్రతీ గ్రామంలో, తండాల్లో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా వివరాలు సేకరించారని, ప్రతీ 150 ఇండ్లను ఒక యూనిట్ గా గుర్తించి ఎన్యూమరేటర్లను కేటాయించి వివరాలు సేకరించామన్నారు.కులగణన కోసం రాష్ట్రంలో 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజులు కష్టపడి ఈ నివేదికను రూపొందించారని, రూ.160 కోట్లు ఖర్చుచేసి ఒక నిర్దిష్టమైన పకడ్బందీ నివేదిక రూపొందించామని పేర్కొన్నారు. పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తరువాత సభలో ప్రవేశపెట్టామన్నారు. 56 శాతం ఉన్న బీసీలకు సముచిత గౌరవం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని, దేశానికి ఆదర్శంగా నిలిచేలా నివేదికను రూపొందించడానికి కృషి చేసిన అందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సర్వే నివేదికలో జనాభా లెక్కలలపై తేడాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో బీసీల జనాభా కోటి 64 లక్షల 9 వేలు ఉన్నట్లు నివేదిక ద్వారా తెలుస్తోంది. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీ జనాభా 51 శాతం ఉందన్నారు. శాస్త్రీయంగా చేసిన సర్వే ప్రకారం బీసీ జనాభా పెరిగినట్లు తేలిందని సీఎం రేవంత్ అన్నారు. అసెంబ్లీలో కులగణన సర్వే నివేదికను ప్రవేశ పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధిగా కులగణన సర్వే వివరాలను నివేదిక రూపంలో సభలో ప్రకటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఇదొక చారిత్రాత్మకమైన సందర్భమని సీఎం అన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కులగణన సర్వే చేపట్టామని, రాష్ట్రంలో 66 లక్షల 99 వేల 602 కుటుంబాల సమాచారాన్ని సర్వే ద్వారా సేకరించామన్నారు.మొత్తం తెలంగాణలో 96.9 శాతం సర్వే పూర్తి చేశామని, డేటా ఎంట్రీ పూర్తి చేయడానికి 36 రోజులు పట్టిందన్నారు. తమ ఏడాది పాలనలో సర్వేలు విజయవంతంగా పూర్తి చేసి, యావత్ దేశం తమ వైపు చూసేలా సర్వేను నిర్వహించామన్నారు. రాష్ట్రంలో ఎస్సీలు 17.43 శాతం, ఎస్టీలు 10.45 శాతం, బీసీలు 46.25 శాతం, ముస్లిం మైనారిటీల్లో బీసీలు 10.08 శాతం, ముస్లింలతో సహా మొత్తం ఓసీలు 15.79 శాతం ఉన్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.దేశంలో బలహీన వర్గాలకు సంబంధించి ఇప్పటివరకు సహేతుకమైన సమాచారం లేదని, దీనితో రిజర్వేషన్లు అమలు చేసే క్రమంలో ఎన్నో ఇబ్బందులు కలిగే పరిస్థితి ఉందన్నారు. 1931 తర్వాత భారత దేశంలో ఇప్పటివరకు బలహీన వర్గాల సంఖ్య ఎంతో తేల్చలేదని, అందుకే భారత్ జోడోయాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటించిన సమయంలో రాష్ట్రంలో కులగణన చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కులగణన పై అసెంబ్లీలో తీర్మానం చేసి, సర్వే ప్రక్రియను కూడా విజయవంతంగా పూర్తి చేయడమే కాక నేడు నివేదికను సభలో ప్రవేశపెట్టామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నివేదికను సభలో ప్రవేశపెట్టినట్లు ప్రకటించగానే సభ్యులు బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఇక సర్వేలో పాల్గొన్న సిబ్బంది గురించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో తండాల్లో ఎన్యుమరేటర్లు పకడ్బందీగా వివరాలను సేకరించారన్నారు. ప్రతి 150 ఇళ్లను ఒక యూనిట్ గా గుర్తించి ఎన్యుమరేటర్లను కేటాయించి వివరాలు సేకరించామని తెలిపారు. 76,000 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు, 36 రోజులు కష్టపడి ఈ నివేదికన రూపొందించారని, ఇందుకు రూ.160 కోట్లు ఖర్చు చేసి నిర్దిష్టమైన పకడ్బందీ నివేదిక రూపొందించినట్లు ప్రకటించారు.
పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తర్వాత సభలో ప్రవేశపెట్టామని, 56% ఉన్న బీసీలకు తగిన గౌరవం కల్పించేందుకు తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దేశానికి ఆదర్శంగా నిలిచేలా నివేదికను రూపొందించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణలో చేపట్టిన కులగణన సర్వేలో కేసీఆర్,కేటీఆర్, హరీష్ రావు, పద్మారావు, డీకే అరుణ పాల్గొనలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భూముల వివరాలు చెప్పాల్సి వస్తుందనే కేసీఆర్ కుటుంబం సర్వేలో పాల్గొనలేదన్నారు. బీఆర్ఎస్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే అధికారిక డాక్యుమెంట్ అయితే నివేదికను ఎందుకు కేబినెట్ లో పెట్టలేదని ప్రశ్నించారు. అలాగే అసెంబ్లీలో ఎందుకు పెట్టలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు సీట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని, బీజేపీ, బీఆరెస్ లు సిద్ధమా? అని సవాల్ విసిరారు.

ప్రభాత జయభేరి

మొదటిపేజీ తరువాయి

## ప్రభుత్వ పథకాల పక్కా అమలుకు అభిప్రాయ సేకరణ

**జయభేరి, అమరావతి:**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విషయంలో ఎక్కడా అలసత్వం, అవినీతి, నిర్లక్ష్యం కనిపించకూడదని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు సక్రమంగా జరగాలని.... ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన మార్పులు చేసుకుని పనిచేయాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల నిర్వహణపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారంపై సిఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష చేశారు. పింఛన్ల పంపిణీ, అన్న క్యాంటీన్, ఎరువులు పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం వంటి అంశాలపై ప్రజల నుంచి ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్ స్కానింగ్ తో పాటు పలు మార్గాల్లో నిర్వహించిన సర్వే నివేదికలపై సిఎం సమీక్షించారు. కొన్ని ప్రభుత్వ పథకాల అమలులో అక్కడక్కడా ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, ఫీడ్ బ్యాక్ పై సమగ్రంగా విచారించి పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఒక వ్యక్తి పింఛను ఇంటి వద్ద అందడం లేదని ఫిర్యాదు చేసినా, దీపం పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ డెలివరీలో సమస్యలు వచ్చినా, అవినీతి ఉన్నా, ఆసుపత్రిలో సేవలపై అసంతృప్తి వ్యక్తం చేసినా వాటిపై చర్చించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాలపై ప్రజల స్పందన లో అసంతృప్తి వ్యక్తం చేసిన సదరు లబ్ధిదారుల వద్దకు వెళ్లి కారణాలు విశ్లేషించాలని సూచించారు. వ్యక్తుల వల్ల గాని, వ్యవస్థలో లోపాల వల్లగాని సమస్య ఉన్నట్లు తేలితే....ప్రతి కాల్ పై విశ్లేషించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దాలని..అయితే ఉద్యోగుల నిర్లక్ష్యం, అవినీతి ఉంటే మాత్రం సహించవద్దని సీఎం స్పష్టం చేశారు. గ్యాస్ పంపిణీ విషయంలో ఎక్కడైనా అవినీతి జరిగితే...గ్యాస్ ఏజెన్సీలను బాధ్యులను చేయాలని సిఎం సూచించారు.

## మాది ముగ్గురు సభ్యుల వ్యవస్థ

కారాదని నిర్ణయించుకున్నామని ఇసి 'ఎక్స్'లో ఒక పోస్ట్ లో తెలిపింది. బిజెపి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనను ఇసి అలక్షం చేస్తోందని ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ సహా పార్టీ అగ్ర నాయకులు ఆరోపించారు.రిటైర్‌మెంట్ అనంతర బాధ్యత స్వీకారం ఉద్దేశంతో రాజీవ్ కుమార్ బిజెపిపై చర్య తీసుకోవడం లేదని కేజ్రీవాల్ ఆరోపించారు. రాజీవ్ కుమార్ 65వ ఏట ప్రవేశించిన మీదట ఈ నెల 18న పదవీ విరమణ చేయనున్నారు. జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఇతర ఎన్నికల కమిషనర్లు.'ఇసిఐ ఏక సభ్య సంస్థ అన్నట్లుగా ఢిల్లీ ఎన్నికల్లో ఇసిఐని అపఖ్యాతి పాలుజేయడానికి పదే పదే పాల్పడుతున్న ఒత్తిడి ఎత్తుగడలను ముగ్గురు సభ్యుల కమిషన్ ఉమ్మడిగా గమనించింది, అటువంటి విమర్శలను తెలివిగా దిగమింగుకుంటూ రాజ్యాంగబద్ధమైన సంయమనం పాటించాలని, అటువంటి నిందారోపణలకు ప్రభావితం కారాదని నిర్ణయించుకున్నాం' అని ఎన్నికల కమిషన్ తన 'ఎక్స్' పోస్ట్ లో తెలియజేసింది. కమిషన్ ఈ విధంగా స్పందించడం అరుదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బుధవారం జరగనున్నాయి. ఆప్ అధికారం నిలబెట్టుకోవాలని ఆశిస్తుండగా, తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి వాంఛిస్తోంది.

## రూపాయికి ఏమైంది

మార్కెట్ ప్రారంభంలో, డాలర్‌తో రూపాయి 42 పైసల పతనంతో 87.06 వద్ద ప్రారంభమైంది. ట్రేడింగ్ ప్రారంభమైన 10 నిమిషాల్లోనే ఆ నష్టం 55 పైసలకు చేరింది. ఈ భారీ పతనం కారణంగా, యూఎస్ డాలర్‌తో భారత రూపాయి మారకం విలువ రూ. 87.16 కు పడిపోయింది. రూపాయి పతనానికి కారణం డాలర్ ఇండెక్స్ బలపడడం. ఇది, డాలర్‌తో ట్రేడ్ చేసే కరెన్సీలపై ప్రభావం చూపించింది. అమెరికా విధించిన సుంకాలు డాలర్ ఆకర్షణను పెంచాయి, ఫలితంగా దీనికి వ్యతిరేకంగా పని చేసే అన్ని కరెన్సీలలో క్షీణత కనిపించింది. ముఖ్యంగా, వర్ధమాన దేశాలకు అమెరికా నుంచి వస్తున్న సంకేతాలు, భారత కరెన్సీ రూపాయిని బలహీనపరిచేలా పని చేస్తున్నాయి. కరెన్సీ మార్కెట్ ప్రారంభ ట్రేడింగ్‌లో కనిపించిన బలహీనత US డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువను 87.16 కనిష్ట స్థాయి వద్దకు పడిదోసింది.
ఈ పతనం ఇంకా కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. రూపాయి పతనం వల్ల భారతీయ ఎగుమతి కంపెనీలు, ముఖ్యంగా ఐటీ కంపెనీలపై సానుకూల ప్రభావం పడుతోంది, విప్రో షేర్లు లాభపడుతున్నట్లు కనిపిస్తోంది. ఐటీ కంపెనీలకు డాలర్లలో ఆదాయం వస్తుంది కాబట్టి, డాలర్ బలం ప్రభావంతో మన దేశంలోని ఐటీ కంపెనీల ఆదాయం రూపాయలలో చూస్తే పెరుగుతుంది. భారతీయ స్టాక్ మార్కెట్ ఈ రోజు బ్యాడ్ స్టార్టింగ్ చూసింది. ప్రధాన సూచీలు BSE సెన్సెక్స్ & NSE నిఫ్టీ భారీ క్షీణతతో ప్రారంభమయ్యాయి. బీఎస్ఇ సెన్సెక్స్ 442.02 పాయింట్లు లేదా 0.57 శాతం పతనంతో 77,063 వద్ద ప్రారంభమైంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 162.80 పాయింట్లు లేదా 0.69 శాతం క్షీణతతో 23,319 స్థాయి వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. తొలి సెషన్‌లో ఈ నష్టాలు మరింత పెరిగాయి. ఉదయం 10.37 గంటల సమయానికి బీఎస్ఇ సెన్సెక్స్ 561.40 పాయింట్లు లేదా 0.72 శాతం జారిపోయి 76,944.56 వద్ద ఉంది. ప్రారంభమైంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 209.20 పాయింట్లు లేదా 0.89 శాతం క్షీణించి 23,272.95 వద్ద ట్రేడయింది.

## కొరడా ఝుళిపిస్తున్న ట్రంప్

వలసలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా అడ్డుకుంటానని చెప్పినట్టుగానే.. ట్రంప్ ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. కెనడా, మెక్సికో దేశాల నుంచి చేసుకుంటున్న దిగుమతులపై 25% సుంకం విధిస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు.. ఓ మత్తు పదార్థం తయారీకి అవసరమైన మూడి పదార్థాన్ని చైనా సరఫరా చేస్తోందని ఆరోపిస్తూ.. ఆ దిగుమతులపై 10 శాతం మేర అదనపు సుంకం విధిస్తూ ట్రంప్ ఉత్తర్వులు జారీ చేశారు.
కెనడా నుంచి దిగుమతి చేసుకునే చమురు, సహజవాయువు వంటి ఇంధన వనరులపై మాత్రం 10 శాతం సుంకం విధిస్తున్నట్టు ట్రంప్ నిర్ణయం తీసుకోవడం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.ఈ సుంకాలు విధించడానికి అనువుగా అమెరికాలో ఆర్థిక అత్యయిక పరిస్థితి ని ట్రంప్ ప్రకటించడం విశేషం. నిషేధిత మాదకద్రవ్యాలు అమెరికాలోకి రావడం.. వాటిని ప్రజలు వినియోగించడం వల్ల ఆరోగ్య సంక్షోభం ఏర్పడుతోందని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కృత్రిమ మత్తు పదార్థాలను అక్రమంగా తరలిస్తున్న నేరగాళ్లకు, వాటి ముఠాలను చైనా అడుకోవడం లేదని ట్రంప్ మండిపడుతున్నారు. అందువల్లే ఆయన వైట్ హౌస్ ద్వారా ఒక ప్రకటన విడుదల చేయించారు.
ఇక మెక్సికోలో మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేసే ముఠాలకు ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయని ట్రంప్ ఆరోపించడం విశేషం. మాదకద్రవ్యాల తయారీ, ముఠాలకు మెక్సికో ప్రభుత్వం సహకరిస్తుందని ట్రంప్ మండిపడుతున్నారు. అవన్నీ కూడా అమెరికాకు చేరుతున్నాయని.. మాదకద్రవ్యాలను అధికంగా తీసుకోవడం వల్ల అమెరికన్లు చనిపోతున్నారని ట్రంప్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందువల్లే ఈ నిర్ణయం తీసుకున్నానని ట్రంప్ తన వైట్ హౌస్ ద్వారా ప్రకటించారు.మరోవైపు తనపై విధించిన సుంకాలపై మెక్సికో, చైనా కూడా ఘాటుగానే స్పందించాయి.
అమెరికాపై ప్రతికార చర్యలు ఉంటాయని ప్రకటించాయి. తాము అమెరికా నుంచి దిగుమతి చేసుకునే 155 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై 25 శాతం సుంకాన్ని చూపిస్తామని కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో ప్రకటించారు.. 30 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై వెంటనే.. మరో 125 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై 21 రోజుల తర్వాత సుంకాలు విధిస్తామని వెల్లడించారు.. ఈ లోగానే కెనడా కంపెనీలు ఉత్పత్తుల తయారీకి ప్రత్యామ్నాయాలను చూసుకోవాలని అన్నారు. ఇక మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా తమ దేశ ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా ఇతర మార్గాలు కూడా వెతుక్కోవాలని.. ప్లాన్ బి అమలు చేయాలని అధికారులకు సూచించారు.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ఆరోపణలపై ఆమె మండిపడ్డారు. ప్రభుత్వానికి.. మాదకద్రవ్యాలను రవాణా చేసే ముఠాలతో ఎటువంటి సంబంధం లేదని ఆమె పేర్కొన్నారు.. ఇక అమెరికా తమపై విధించిన పది శాతం ఆదనపు సుంకాలను ప్రపంచ ఆరోగ్య సంస్థలో సవాల్ చేస్తామని చైనా హెచ్చరించింది. ట్రంప్ తీసుకొని నిర్ణయం డబ్ల్యూటీవో నిబంధనలను వ్యతిరేకించడమేనని మండిపడింది.



# బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబన్నీ పరామర్శ

■ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 04 :

గజ్వేల్ మండలంలోని కోమటి బండ గ్రామనికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఉబ్బని స్వామి వయసు 40 అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పరామర్శించారు. ఇటీవల పలు అనారోగ్య సమస్యలు సంభవించి మృత్యువాత పడటం పట్ల సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో వారికి ధైర్యము చెప్పడం జరిగింది. పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని వారు పార్టీకి చేసిన సేవను గుర్తు చేయడం జరిగింది. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారస మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామా పార్టీ అధ్యక్షుడు భాస్కర్ ప్రభాకర్ తుం నార్సింలు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# డిజిటల్ విధానంలో పంటల నమోదు


■ పంటలను పర్శిలిస్తున్న వ్యవసాయ అధికారులు



జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 04 :

అడవిపందుల బెడద పంటల సంరక్షణ మరియు మిరప పంటలో తెగులు, నివారణ చర్యలు తధితర అంశాల పైన రైతు వేదిక తునికిఖల్సా లో వీడియో కాన్ఫరెన్స్ ద్వార రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం లో నెరుగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేతలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో జిల్లా వ్యవసాయ అధికారిణి టి.రాధిక, మండల వ్యవసాయ అధికారిణి శేష శయన, ఏఈఓ ధర్మేందర్, మరియు రైతులు పాల్గొన్నారు.అనంతరం డిజిటల్ విధానంలో పంటల నమోదు కార్యక్రమాన్ని తునికిఖల్సా, సింగాయిపల్లి, చౌదర్‌పల్లి గ్రామాల్లో పరిశీలించారు. ఏఈఓ లు అందరు కూడ త్వరితగతిన యాసంగి పంటలు అన్నీ కూడా నమోదు చేయాలని సూచించారు.

# అభయాంజనేయ స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు



జయభేరి, పరవాడ:

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం, ముత్యాలమ్మపాలెం, నాయుడుపాలెం పంచాయతీ పరిధిలో గల హనుమాన్ నగర్ లో శ్రీ అభయాంజనేయ స్వామి అలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. భక్తులు వేకువ జాము నుంచే స్వామి వారని దర్శించుకునేందుకు భక్తులు భారి సంఖ్యలో తరలివచ్చారు, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపాలెం సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య, పైలా నేస్తాలు, పైలా దేముడుమ్మ, లాలం అప్పలనాయుడు, సమ్మంగి సోమేశ్వరరావు, ఒలిశెట్టి అప్పలరాజు, కిలపర్తి అప్పలనాయుడు, కూండ్రపు సన్యాసినాయుడు, కణితి చినసోమేష్, కూండ్రపు ముత్యాలు, పిడిమి నేస్తాలమ్మ, సమ్మంగి కూమరి, ఈరుగుల మణి, తేజ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్క్సు అందరూ అంకితభావంతో పనిచెయ్యాలి

■ పరవాడ పి.హెచ్. సి.ని పర్యవేక్షణలో జిల్లా ఇమ్మ్యూనైజేషన్ అధికారి




జయభేరి, పరవాడ :

ఆశా డే సందర్భంగా జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ దేవ్ మండల కేంద్రం అయ్యిన పరవాడ పీ.హెచ్.సి ని పర్యవేక్షించి ఆశాలు వర్క్సు అందరూ అంకితభావం తో పనిచేయాలని, వ్యాధి నిరోధక టీకాలు అందరికీ సకాలంలో బిడ్డలందరికీ అందజేసి యు విన్ యాప్ లో ఆన్ లైన్ లో నమోదు చేయాలని , మీజిల్స్ వ్యాధి రాకుండా మీజిల్స్ వ్యాక్సిన్ పెండింగ్ లేకుండా ప్రతి బిడ్డకు అందజేయాలని, ఫిబ్రవరి 10 తేదిన జరగబోయే నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం లో ప్రతి పిల్లవాడికి ఆల్బెండజోల్ మాత్రలు మింగించి విజయవంతం చేయాలని ఆయన తెలియజేశారు. వైద్య ఆరోగ్య సేవలు ఎలా అమలు అవుతున్నవి ఆయన పర్యవేక్షణ చేయడం జరిగింది. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ ప్రతినిధి డి. లోవరాజు మాట్లాడుతూ అక్రమ దత్తత లైంగిక వేధింపులు బాల్యవివాహాలు లింగ నిర్ధారణ పరీక్షలు బాల్య వివాహాలు, బాలల హక్కులు మొదలుగు వాటికి భంగం కలిగించిన చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని అట్టి నేరాలకు పాల్పడిన 100, 1098, 112, లకు తెలియజేయాలని ఆశలకు అవగహన కలిగించడం జరిగింది. డాక్టర్. జయశ్రీ కరిష్మా, స్టాటిటికల్ ఆఫీసర్ రామచంద్ర రావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం. ఎస్. ఎస్. సాయిరాం, పీ.హెచ్.ఎన్ జానకి రామన్ ఏ.ఎన్.ఎం లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గౌరారం పోలీస్ స్టేషన్లో తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు

■ వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి



జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 04 :

రెడ్డి సమాజంపై అసభ్యకరంగా మాట్లాడుతూ విషం చిమ్ముతున్న తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గౌరారం పోలీస్ స్టేషన్ లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర, జిల్లా బాధ్యులు వేలూరి కృష్ణారెడ్డి, మహిపాల్ రెడ్డి, వేలూరి వెంకట్ రెడ్డి, ఇర్రి రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హనుమంత రెడ్డి, చంద్రారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న దమ్మంటే తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి తిరిగి గెలవాలని డిమాండ్ చేశారు. ఉన్నత వర్గాల మద్దతు, ఓట్లు వేయనిదే గెలిచావా అని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. రెడ్డి సమాజంపై విషం చిమ్ముతున్న చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న గత చరిత్రను గుర్తుకు తెచ్చుకోవాలని, టీ కోసం డబ్బులు అడిగిన ఆయన వేల కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలని నిలదీశారు. ముఖ్యంగా స్వాతంత్ర్య ఉద్యమం, రజాకార్లకు వ్యతిరేకంగా, భూదాన ఉద్యమంలో ఎంతోమంది రెడ్లు త్యాగాలు చేసి తమ వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచి దేవుళ్ళుగా చరిత్రలో నిలిచినట్లు స్పష్టం చేశారు. పదవి, డబ్బు కాంక్షతో పిచ్చి పట్టిన వాడిలా ప్రవర్తిస్తున్న తీన్మార్ మల్లన్న పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి బుచ్చిరెడ్డి, జైపాల్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, నరేందర్ రెడ్డి, రాజమల్లారెడ్డి, రాజిరెడ్డిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన బీజేపీ నేతలు

■ కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు ప్రాధాన్యత ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేసిన : జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్

జయభేరి, ఫిబ్రవరి 4:







పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని బిజెపి నేతలు అన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం అలియాబాద్ చౌరస్తా లో మండల బిజెపి అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పట్లోళ్ళ విక్రమ్ రెడ్డి లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక మంత్రి ప్రవేశ పెట్టిన బడ్జెట్ తో తెలంగాణ కు అధిక ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేశారని, అన్నారు. అదేవిధంగా బడుగు, బలహీనవర్గాలకు బడ్జెట్ లో మేలు చేశారనీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ముడుచింతలపల్లి మండల అధ్యక్షులు నంద్యాల శ్రీనివాస్, నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం

■ కాంగ్రెస్ యువ నాయకుడు ఉప్పల ప్రవీణ్

జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 04 :



అన్నదానం మహాదానమని కాంగ్రెస్ యువ నాయకుడు ఉప్పల ప్రవీణ్ అన్నారు మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ సౌజన్యంతో పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ యువ నాయకుడు ఉప్పల ప్రవీణ్ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని గత మూడు సంవత్సరాలుగా ప్రతి మంగళవారం పులిహోర పంపిణీ కార్యక్రమం చేపట్టిన హనుమాన్ భక్తబృందం మరియు నోముల మహేందర్ ను అభినందించి అయిత సత్యనారాయణ సౌజన్యంతో పులిహోర పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు, ప్రతి ఒక్కరూ దైవభక్తి సేవా భావం కలిగి ఉండాలని అన్నారు ,ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల భద్రయ్య, నోముల మహేందర్, కైలాస ప్రశాంత్,సంతోష్, దుబాకుంట లక్ష్మణ్, మల్యాల వెంకటేశం, శ్రీహరి,విజయ్, రాములు,ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి గ్రామస్తులకు డప్పులను అందజేతా..



■ డప్పులను అందజేస్తున్న కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాల్ రెడ్డి

జయభేరి, ములుగు, ఫిబ్రవరి 04 :

డప్పు కళాకారులకు కేబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొన్యాల బాల్ రెడ్డి చేయూతను అందించారు. ములుగు మండల పరిధిలోని క్షీరసాగర్, జప్తిసింగాయపల్లి, తునికి బొల్లారం, మామిడ్యాల ఆర్ అండ్ ఆర్ కాలనీ, దాసర్లపల్లి, అచ్చాయపల్లి, శ్రీరాంపూర్, బండ తిమ్మాపూర్, నాగిరెడ్డిపల్లి, లక్ష్మక్కపల్లి, నర్సంపల్లి, అడవి మజీద్, కొట్యాల, బైలంపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ, మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన డప్పు కళాకారులకు డప్పులను అందజేశారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్ పేట మండలం కొల్తూరు, నారాయణపూర్, అనంతారం, పోతారం గ్రామాలకు చెందిన కళాకారులకు ఈ డప్పులను పంపిణీ చేశారు. రూ.10 లక్షల వ్యయంతో ఆయా గ్రామాల్లో 1200 మంది డప్పు కళాకారులకు వీటిని పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ బాల్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన తెలిపారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు సురేష్, కొన్యాల శ్రీనివాస్ రెడ్డి, గుండ్ల శ్రీనివాస్ రెడ్డి, సరసం శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి, గణేష్, ముత్యం, నర్సింలు, పరశురాం తదితరులు పాల్గొన్నారు.






# గాయాలకు గురైన కార్మికుడుకి మెరుగైన వైద్య సేవలందించాలి

జయభేరి, పరవాడ:

జవహర్లాల్ నెహ్రూ ఫార్మసిటీ విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ కామన్ ఎఫ్లుయిన్ ట్రీట్మెంట్ ప్లాంట్ లో మంగళవారం కాంట్రాక్ట్ కార్మికుడు కారణం ముత్యాలు 45 ముఖంపై లిక్విడ్ పడడంతో గాయాల గురయ్యాడు. కార్మికుడు కి మెరుగైన వైద్య సేవలందించి కార్మికుడు కోలుకునే వరకు పూర్తిస్థాయి వేతనం చెల్లించాలని జరిగిన ఘటనపై సమగ్ర విచారణ చేయాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. యాజమాన్యం భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల గతంలో కూడా ఈ పరిశ్రమలో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని భద్రతకే అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన యాజమాన్యాలు భద్రతను పూర్తిగా గాలికి వదిలేస్తున్నాయని గని శెట్టి మండిపడ్డారు. యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

# పరవాడలో దోమలు బాబోయ్..! దోమలు..!!

■ చోద్యం చూస్తున్న పంచాయతీ అధికార పాలకవర్గం



జయభేరి, పరవాడ:

మండల కేంద్రం అయ్యిన పరవాడలో బయటకు వెళ్లితే దోమలు ఇంట్లో ఫ్యాను ఆపితే గుయ్ మంటూ దోమలు సవారీ చేస్తున్నాయి. దోమల బెడదను తట్టుకోలేక పరవాడ జనవాసులు రాత్రులు జాగారం చేస్తున్నారు. దీంతో ఎటు చూసినా దోమలు బాబోయ్ దోమలు అంటూ జనం గగ్గోలు పెడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ప్రజలను కంటిమీద కునుకు లేకుండా విసిగిస్తున్నాయి. రక్తాన్ని పీల్చేస్తున్నాయి. ఫలితంగా ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. గ్రామంలో దోమల ఉత్పత్తి నానాటికీ పెరుగుతూ అవి అధికమై పగలు రాత్రి తేడా లేకుండా ఊరు మీద పడి దాడి చేసి రక్తాన్ని పీల్చేస్తున్నాయి.దోమల భయానికి సాయంత్రం 6 గంటలకే తలుపులు వేసేసుకుంటున్నారు. ప్రజలు వారి నివాసాల్లో దోమల నియంత్రణ మందులు ఎన్ని వాడుతున్నా, ఫలితాలు కనిపించడం లేదని గ్రామాల్లో ప్రజలు వాపోతున్నారు. పంచాయతీ పాలకవర్గం దోమల నివారణపై దృష్టి సారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో డ్రైనేజీ మురుగునీరు పారుదల ముందుకు సాగే విధంగా లేకపోవడంతో, దోమలు వాటిని ఆవాసంగా చేసుకొని, ప్రజలు రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో దోమలు విజృంభిస్తుండడం తో డ్రైనేజీ కాలువల వద్ద పిచికారీ, ఫాగింగ్ చేసి, దోమలను అరికట్టాలని,సాయంత్రం అయ్యిందంటే చాలు దోమలు విపరీతంగా వస్తున్నాయని సాయంత్రం వేళలలో ఫాగింగ్ చేయాలని, అధికారులు,పంచాయతీ పెద్దలు వెంటనే స్పందించి దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి

# మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

- డాక్టర్ విజయ చందర్ రెడ్డి, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
- పేదలు, మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసే బడ్జెట్

**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 04:**



మంగళవారం దామెర మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ 202526 లో 12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు పన్ను రద్దు చేసిన సందర్భంగా మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి హాజరై బిజెపి నాయకులతో కలిసి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ నభూతో నభవిష్యత్ పేద మధ్య తరగతి వారికోసమే చేసిన బడ్జెట్ అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. 12లక్షల ఆదాయ పన్ను పరిమితి విధించడం శుభ పరిణామం వ్యవసాయ రంగానికి పెద్ద పీట అని రైతు పక్షపాతి నరేంద్ర మోడి కోటి 74 లక్షల బడ్జెట్ వ్యవసాయ రంగానికి 6 కొత్త పథకాలు ప్రజల కోసం ప్రారంభించనున్నారు.

**పండ్లు, కూరగాయల అభివృద్ధికోసం**

వ్యవసాయ రంగ పరిశోధనల కోసం, విద్యా రంగానికి, ఆరోగ్య , యువత ఉపాధికి పెద్ద పీట వేసిన బడ్జెట్ అని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు అభివృద్ధి కనిపించడం లేదా అని అన్నారు. ఏఐ ని పాఠ్యాంశాలలో పెట్టేలా ఆలోచన చేసిన కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాల నిష్ణాతులతో చర్చించి బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం జరిగింది. గ్రామాల్లో అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ నిధుల తోనే జరుగుతుందని కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా చెప్పుకుంటున్నారని అన్నారు. కేంద్రంతో సఖ్యత తో ఉండాలి కానీ విమర్శించడం తగదన్నారు.

**బడ్జెట్ పై చర్చకు సిద్ధం**

రైల్వే లో 5337 కోట్ల రూపాయల కేటాయింపులు దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సాయంతోనే మమునూరు ఎయిర్ పోర్ట్, కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కేంద్ర ప్రభుత్వ చొరవే అని, వందే భారత్ రైలు కూడా త్వరలో కాజీపేట లోనే తయారీ అవుతుందన్నారు. కేంద్ర నిధులతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం వద్ద పస లేదు. పిఎం అవాస్ యోజన నిధులతో ఇల్లు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్తుంది. కానీ కేంద్ర ప్రభుత్వ సహకారం లేని పథకం ఏంటో చెప్పాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలి, తెలంగాణ లో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేస్తాం అని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా పేదలు మధ్యతరగతి ప్రజలు ఉద్యోగులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు.

12 లక్షల ఆదాయం ఉన్నవారికి పన్ను రద్దుతో చాలావరకు మధ్యతరగతి ఉద్యోగస్తులకు ఉపశమనం లభించింది అన్నారు. కాంగ్రెస్ ఇప్పటికైనా డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని లేదంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదారపు రతన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గన్ను సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పవుడాల మధుకర్ ,వేల్పుల సుధాకర్, పిట్టల రమేష్, ఏక్కలదేవి రమేష్, కనుకుంట్ల లక్ష్మణరావు, గండు పరుశురాం, కొట్టే రాజు, దామెర పృథ్వీరాజ్, పురాణం కార్తీక్, బత్తుల సుమంత్, బూత్ అధ్యక్షులు కనుకుంట్ల క్రాంతి, అన్నబోయిన రోహిత్ , చెక్క సతీష్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి పేదలకు భరోసా

- సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన తోటకూర వజ్రేష్ యాదవ్

**జయభేరి, మేడ్చల్ :**

ముఖ్యమంత్రి సహా యనిధి నిరు పేదలకు భరోసా కల్పిస్తుందని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మంగళవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన సద్ది వెంకట్ రెడ్డి కి సీఎంఆర్ఎఫ్ పథకం కింద మంజూరైన రూ.60 వేల చెక్కును తోటకూర వజ్రేష్ యాదవ్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం వరంగా మారిందన్నారు. ఆపద సమయాల్లో వైద్య ఖర్చుల కోసం పేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బాపురెడ్డి, నాయకులు రవీందర్ గౌడ్, బాబు రెడ్డి, వెంకట రెడ్డి, వెంకట్ గౌడ్, శ్రీకాంత్, పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**జయభేరి, మేడ్చల్ :**

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ సామాన్యులకు, రైతులకు విద్యారంగనికి పెద్దపీట వేసారని అమరం మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించరు. ఈ సందర్భంగా అమరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబాలకు లాభం చేకూరేలా, నెలసరి జీతాలు పొందే ఉద్యోగులకు వార్షిక ఆదాయం 12 లక్షలవరకు రూపాయి పన్ను కట్టే అవసరంలేకుండా, రైతులు లబ్ది పొంది తద్వార దేశం ఆర్థిక పదంలో దూసుకుపోతుంది అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్,అమరం సరస్వతి భాజపా నాయకులు మండల రవి, జైతువాలా కిషన్, బండారి సురేష్, ముక్కిడిగల మహేష్, జైతువాల కృష్ణ , చెంచాల సురేష్ ముదిరాజ్, పిడుగుల నాగరాజ్ మహిళా నాయకురాలు బట్టికాడి నవనీత యువమోర్చ నాయకులు బట్టికాడి విక్రమ్, సుంకు నవీన్, మలిగే శ్రీకాంత్, ఉషిగారి నరేందర్, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక బడ్జెట్

- గుమ్మడిరాజుల రాములు, సిపిఎం కార్యదర్శి హాసన్ పర్తి మండల్
- కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పై ఆగ్రహంతో బడ్జెట్ ప్రతుల దహనం

**జయభేరి, హాసన్ పర్తి, ఫిబ్రవరి 04:**



కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ రంగ కార్మికులకు, అట్టడుగు వర్గ దళిత జాతులకు, విద్యార్థి లోకానికి తీరని నష్టం జరిగే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని, ఈ బడ్జెట్ పూర్తిగా ప్రజావ్యతిరేక బడ్జెట్ అని సిపిఎం హసన్పర్తి మండల కార్యదర్శి రాములు అన్నారు. దేశంలోని ప్రజలు 67% ప్రజల వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తుంటే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, దేశంలోనే రైతాంగం మొత్తం ఢిల్లీ కేంద్రంగా ఉద్యమాలు చేసిన కూడా మోడీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని వ్యవసాయ రంగానికి పూర్తిగా మొండి చేయి చూపించి వ్యవసాయ సబ్సిడీలను పూర్తిగా ఎత్తివేసే దిశగా, అదేవిధంగా ఆహార భద్రతకు సంబంధించిన అతి తక్కువ బడ్జెట్ కేటాయించారని, ఎరువుల సబ్సిడీలు కూడా బడ్జెట్లో తగ్గించారని, సంవత్సరానికి 12 లక్షల రూపాయలు ఇస్తామని టాక్స్ ఎత్తివేయడం వల్ల సామాన్య ప్రజా వర్గాలకు ఒరిగేది ఏమీ లేదని కేవలం ఉన్నత వర్గాలకే ఈ బడ్జెట్ కేటాయించిందని, కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులకు కేటాయించకుండా రాష్ట్ర కార్మిక రైతులకు తీరని అన్యాయం చేశారని అదేవిధంగా విద్య ఉద్యోగ ఉపాధి రంగాలకు దళితులకు అభ్యున్నతి కొరకు ఈ బడ్జెట్ లో అతి తక్కువ కేటాయించడం ఆ వర్గాలకు అన్యాయం చేసినట్టేనని తెలిపారు. ఈ క్రమంలో భీమారం సెంటర్లో బడ్జెట్ పేపర్ ని దగ్నం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హసన్పర్తి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మంద సుచందర్, వేలు సుమన్, వేలు రజిత, జూకంటి పద్మ, రజిత, సుకన్య, యశోద, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

- ఝూఠా హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలి
- యువతకు అండగా ఉంటా.. యువతకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- కేసీఆర్ పాలనలో తెలంగాణలో స్వర్ణయుగం
- మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**జయభేరి, కొండమల్లేపల్లి :**



స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ యువతకు పిలుపునిచ్చారు. కొండమల్లేపల్లి పట్టణంలో జరిగిన మండల యువకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతకు అండగా ఉంటా అని ఆయన భరోసా ఇచ్చారు. యువతకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి ఆయన ప్రభుత్వాని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినప్పటికి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని,అలవి కానీ హామీలతో కాంగ్రెస్ అధికారం చేపట్టింది. తీరా గెలిచాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఆయన విమర్శించారు. తులం బంగారం, నాలుగు వేల పెన్షన్, రైతు భరోసా రూ.15 వేలు ఇలా అనేక హామీలను విస్మరించిందని ఆయన మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రశ్నించే గొంతుకులపై ఉక్కుపాదం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజల తరపున పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఎన్ని కేసులు పెట్టినా పేదల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు. పేదల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిలుస్తోందని అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో స్వర్ణయుగం కొనసాగిందన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటుగా గడపగడకూ సంక్షేమ పథకాల ఫలాలను అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసుగు చెందారని ఆయన విమర్శించారు. ఝూఠా హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చింతపల్లి సుభాష్,రేటినేని ముత్యపు రావు,రమావత్ తులిసిరామ్,ఇస్లావత్ అభిషేక్,బషీర్,హాబీబ్,పీటర్,తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనర్సింహ స్వామి అనుగ్రహం పొందాలి

- ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత
- ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి... మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**జయభేరి, పీఏ పల్లి :**



ప్రతి ఒక్కరు లక్ష్మీనర్సింహ స్వామి అనుగ్రహం పొందాలి అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. పిఏపల్లి మండలం మేడారం గ్రామంలో జాతర సందర్భంగా శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని సన్మానించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్లుగురి వల్లపు రెడ్డి, రేటినేని ముత్యపు రావు, చింతపల్లి సుభాష్ గౌడ్, అర్వపల్లి నర్సింహ, బోడ్డుపల్లి మహేందర్, ఎర్ర యాదగిరి, గోలి గిరి, రాయినబోయిన శ్రీను, రమావత్ దామోదర్, వెంకట్, రవి, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



## నూతన కమిషనర్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 04:**

పరకాల మున్సిపాలిటీ కమిషనర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన చెల్పురి వెంకటేష్ ని పరకాల మున్సిపాలిటీ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ఉమ్మడి పరకాల మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు ఏకు రవికుమార్, మడికొండ చెంగల్ రావు, ఎండి షఫీ, మడికొండ సంపత్ లు కలవడం జరిగింది.

## ఘనంగా సోదా రామకృష్ణ జన్మదిన వేడుకలు



**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 04:**

పరకాల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని పరకాల పట్టణంలోని వారి స్వగృహంలో శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి పరకాల మండల ఎస్సి విభాగం అధ్యక్షులు బొమ్మ కంటి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు ఏకు రవికుమార్, ఎకు రాజు, నల్లెల్ల అనిల్, ఎండి షఫీ, మడికొండ చెంగల్ రావు, ఎకు నవీన్, ఉడుత శివ,పరకాల పట్టణ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.

## బ్యూటిష్యన్ కోర్సును ప్రారంభించిన విలేజ్ డెవలప్ మెంట్ సొసైటీ



**జయభేరి, దేవరకొండ :**

విలేజ్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ESSVY వారి సహకారంతో బ్యూటిష్యన్ కోర్సును బీసీ సంగం దేవరకొండ ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కర చారీ ప్రారంభించారు. కార్యక్రమం లో బీసీ సంఘమ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ కూరెళ్ల కృష్ణ VDS కోఆర్డినేటర్ జాతీయ అవార్డు గ్రహీత లావుడి బాషా నాయక్, N రవి, V గోపి, బ్యూటిష్యన్ ట్రయినర్ దుర్గా దేవి, మహిళలు మొదలగువారు పాల్గొన్నారు. ఆసక్తి గలవారు. 99639 70775, 97055 54425 సంప్రదించగలరు.

## జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన నాగంకి శాలువతో సన్మానం



**జయభేరి, దేవరకొండ :**

భారతీయ జనతా పార్టీ జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన నాగం వర్షిత్ రెడ్డి ని నల్లగొండ జిల్లా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువల తో సన్మానించి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి దేవరకొండ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు వస్కుల సుధాకర్, జల్దా భాస్కర్, సముద్రాల సహదేవ్ (దేవరకొండ వాసవి క్లబ్ అధ్యక్షులు) చిలక రాజు బిక్కు తదితరులు పాల్గొన్నారు.

## సెక్రటేరియెట్ కు బాంబు బెదిరింపు

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 4:**

ఎక్కడ చూసిన బాంబు బెదిరింపులు ఎక్కువయ్యాయి. ఇప్పుడు తాజాగా తెలంగాణ సచివాలయానికి బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు సచివాలయానికి బాంబ్ పెట్టి పేల్చేస్తామని ఫోన్ చేసి బెదిరించడంతో.. భద్రతా సిబ్బంది ఒక్కసారిగా అలర్ట్ అయింది. వెంటనే బాంబు నిర్వీర్య బృందాలు, పోలీసులు రంగంలోకి దిగి సచివాలయాన్ని పరిశీలించారు. కానీ అది ఫేక్ కాల్ అని ఎలాంటి బాంబు లేదని తెలిసింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే కాల్ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు SPF పోలీసులు. ఎందుకు ఫోన్ చేశాడనే కోణంలో పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు ఈ బెదిరింపు కాల్ చేసిన వ్యక్తి సయ్యద్ మీర్ మొహమద్ అలీ అని. వయసు ఇరవై రెండు సంవత్సరాలుగా గుర్తించారు పోలీసులు. సెక్రటేరియట్ ల్యాండ్ లైన్ కి ఫోన్ చేసి లంగర్ హౌస్ లోని దర్గా గురించి ఫిర్యాదు చేశారనీ. అందుకే తాను సెక్రటేరియట్ ను పేల్చి వేస్తానని ఈ యువకుడు బెదిరించినట్టు చెబుతున్నారు పోలీసులు. ఇతడ్ని దారుసలాం దర్గా దగ్గర పట్టుకున్నారు TGSPF పోలీసులు.. ఇతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.




# తండేల్ టీమ్‌కు గుడ్ న్యూస్..

## టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతి..

**అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం తండేల్. యదార్థ సంఘటనల ఆధారంగా యంగ్ డైరెక్టర్ చందూ మొండేటి ఈ సినిమాను తెరకెక్కించారు. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది.**

లవ్ స్టోరీ వంటి సూపర్ హిట్ సినిమా తర్వాత యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య, న్యాచురల్ బ్యూటీ సాయి పల్లవి మరోసారి కలిశారు. వీరిద్దరు జంటగా నటించిన రెండో చిత్రం తండేల్. కార్తికేయ 2తో పాన్ ఇండియా రేంజ్ లో ఫేమస్ అయిన డైరెక్టర్ చందూ మొండేటి ఈ సినిమాను తెరకెక్కించాడు. బన్నీ వాస్, అల్లు అరవింద్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. ఇప్పటికే అన్ని హంగులు, కార్యక్రమాలు పూర్తి చేసుకున్న తండేల్ ఫిబ్రవరి 07న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్, సాంగ్స్, గ్లింప్స్, ట్రైలర్ అభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా హైదరాబాద్ లోనూ ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్ గా నిర్వహించారు. తాజాగా తండేల్ టీమ్ కు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. చిత్ర బృందం చేసిన ప్రత్యేక విజ్ఞప్తిని దృష్టిలో పెట్టుకొని తండేల్ సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఏపీలోని అన్ని సింగిల్ స్క్రీన్స్ లో జీఎస్టీతో కలిపి రూ.50, మల్టీప్లెక్స్ లో జీఎస్టీతో కలిపి రూ.75 పెంచుకునేలా ఆదేశాలిచ్చింది. సినిమా విడుదలైన రోజు నుంచి వారం రోజుల పాటు ఈ అదనపు ధరలు అమలులో ఉండనున్నాయి. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం మంగళవారం (ఫిబ్రవరి 05) అధికారిక ఉత్తర్వులు విడుదల చేసింది. తండేల్ సినిమాలో సాహో ఫేమ్ ప్రకాశ్ బేల్వాడి, పుష్ప ఫేమ్ కల్పలత, కరుణా కరన్, మహేష్ అచంట తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. తండేల్ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ స్వరాలు సమకూర్చారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే రిలీజైన సాంగ్స్ చార్ట్ బస్టర్స్ గా నిలిచాయి. బుజ్జి తల్లి, నమోఃనమ శివాయ, హైలెస్సో హైలెస్సా పాటలకు యూట్యూబ్ లో మిలియన్ల కొద్దీ వ్యూస్ వస్తున్నాయి. ఈ చిత్రంలో అక్కినేని నాగచైతన్య తండేల్ రాజ్ అనే మత్స్యకారుని పాత్రలో కనిపించనున్నాడు. మత్స్యకారుల జీవనం నేపథ్యంలో కొన్ని యధార్థ ఘటనల ఆధారంగా ఈ మూవీని తెరకెక్కించారు. కొందరు భారత జాలర్లు పొరపాటున పాక్ భూభాగంలోకి వెళ్లడం, పాక్ కోస్ట్ గార్డ్స్ వారిని అదుపులోకి తీసుకోవడం తదితర పరిణామాల నేపథ్యంలో తండేల్ మూవీని తెరకెక్కించారు.

# ఓటీటీలో సైఫ్ అలీఖాన్ కుమారుడి ఫస్ట్ సినిమా..



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ తనయుడు ఇబ్రహీం అలీఖాన్ నటుడిగా బిగ్ స్క్రీన్‌కు పరిచయం కాబోతున్నాడు. ఎంతోమంది స్టార్ కిడ్స్‌ను ఇండస్ట్రీకి పరిచయం చేసిన దర్శకనిర్మాత కరణ్ జోహార్ బ్యానర్‌లో సినిమా చేస్తున్నాడు. ఈ చిత్రానికి నడానియన్ అన్న టైటిల్ ఖరారు చేశారు. దివంగత నటి శ్రీదేవి చిన్న కూతురు ఖుషి కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇందులో సునీల్ శెట్టి, దియా మీర్జా, జుగల్ హన్సరాజ్, మహిమా చౌదరి ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

ఈ మూవీ నేరుగా ఓటీటీలో విడుదల కానుంది. ఈ విషయాన్ని ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా ప్రకటించింది. అయితే రిలీజ్ ఎప్పుడన్నది చెప్పకుండా త్వరలోనే అంటూ సస్పెన్స్‌లో ఉంచింది. ఈ సినిమాతో షావునా గౌతమ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఈయన 'రాకీ ఔర్ రాణీకీ ప్రేమ్ కహానీ' సినిమాకు కరణ్ జోహార్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాడు. సైఫ్ అలీఖాన్, అతడి మాజీ భార్య అమృతా సింగ్ తనయుడే ఇబ్రహీం. మొదటి భార్యకు విడాకులిచ్చిన అనంతరం సైఫ్.. హీరోయిన్ కరీనా కపూర్‌ను పెళ్లి చేసుకున్నాడు. వీరికి తైమూర్, జెహంగీర్ అని ఇద్దరు కుమారులు సంతానం.

# ఓటీటీకి వందకోట్ల సినిమా.. స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్



గతేడాది రిలీజైన మోస్ట్ వయలెంట్ చిత్రం మార్కో. ఉన్ని ముకుందన్ హీరోగా నటించిన ఈ చిత్రం మలయాళంలో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. కేవలం రూ. 30 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రం.. మలయాళంలోనే రూ.100 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. దీంతో బాక్సాఫీస్ వద్ద పలు రికార్డులు సృష్టించింది. అంతేకాకుండా మలయాళంతో పాటు తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ఈ సినిమా అంచనాలకు మించి వసూళ్లు రాబట్టింది. దీంతో ఈ చిత్రం ఓటీటీ విడుదల కోసం సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్‌ను మేకర్స్ రివీల్ చేశారు. వచ్చేనెల 14న లవర్స్ డే సందర్భంగా స్ట్రీమింగ్ చేయనున్నారు. ఈ విషయాన్ని మార్కో ఓటీటీ రైట్స్ దక్కించుకున్న సోనీ లివ్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది.



# అమ్మబాబోయ్..! అందాలతో కేకపెట్టించిన కృతి కర్బందా

తెలుగు సినీ పరిశ్రమలో అందం, అభినయంతో అలరించిన హీరోయిన్లలో కృతి కర్బంద ఒకరు. బోణీ సినిమాతో వెండితెరకు పరిచయమైంది. కానీ ఆ సినిమాతో ఏమాత్రం గుర్తింపు రాలేదు. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది ఈ చిన్నది. ఆ తర్వాత అలా మొదలైంది, తీన్మార్, మిస్టర్ నూకయ్య చిత్రాల్లో కనిపించింది. కానీ రామ్ పోతినేని జోడిగా నటించిన ఒంగోలు గిత్త సినిమాతో ఈ బ్యూటీకి పాపులారిటీ వచ్చేసింది. కానీ అంతగా అవకాశాలు మాత్రం రాలేదు. చాలా కాలంగా తెలుగు సినీ పరిశ్రమకు దూరంగా ఉంటుంది కృతి. మొన్నా మధ్యే తన ప్రియుడు బాలీవుడ్ హీరో పుల్కిత్ సామ్రాట్ తో పెళ్లి చేసుకొని, వైవాహిక బంధంలోకి అడుగుపెట్టింది. ప్రస్తుతం ఈ చిన్నది హిందీ సినిమాల పైనే ఫోకస్ పెట్టింది. కృతి కర్బంద తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో సినిమాలు చేసింది. ఇక ఈ అమ్మడు నటనతో పాటు తన అందాలతోనూ ఆకట్టుకుంటుంది. ఈ ముద్దుగుమ్మ తెలుగులో చివరిగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన బ్రూస్ లీ సినిమాలో సిస్టర్ పాత్రలో కనిపించింది. ఆతర్వాత బాలీవుడ్ కు చెక్కేసింది. ఇక ప్రస్తుతం రానా , వెంకటేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న రానా నాయుడు సీజన్ 2లో నటిస్తుంది. తాజా రానా నాయుడు 2 టీజర్ ను రిలీజ్ చేశారు. ఈ ఈవెంట్ లో కృతి కర్బందా తన అందాలతో ఆకట్టుకుంది. ఈ అమ్మడి ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.



## అందాలు ఆరబోసింది

సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ముద్దుగుమ్మల్లో దివి ఒకరు. బిగ్ బాస్ ద్వారా విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది వయ్యారి భామ దివి. బిగ్ బాస్ కంటే ముందు దివి కొన్ని సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో నటించి మెప్పించింది. సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన మహర్షి సినిమాలో నటించి ఆకట్టుకుంది. ఈ సినిమాతోనే దివి ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఇక బిగ్ బాస్ హౌస్ లో తన అందాలతో పాటు ఆటతోనూ మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. ఇక బిగ్ బాస్ హౌస్ లో స్ట్రాంగ్ కంటెస్టెంట్ గా రాణించింది ఈ చిన్నది. ఇక బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత వరుస అవకాశాలు వస్తాయని అంతా అనుకున్నారు. కానీ అలా జరగలేదు. కానీ ఈ బ్యూటీ ఒకటి రెండు సినిమాల్లో అవకాశాలు అందుకుంది. ఇక సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అందాలతో ఆరబోసింది ఈ చిన్నది. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత దివికి ఆశించిన స్థాయిలో అవకాశాలు అందుకోలేదు. కానీ ప్రైవేట్ సాంగ్స్ తో ప్రేక్షకులను అలరిస్తోంది దివి. అలాగే సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా దివి షేర్ చేసిన ఫోటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.

## కుర్రాళ్ళ గుండెల్లో బాణాలు గుచ్చుతున్న వయ్యారి..

2016లో నాగార్జున ఊపిరి సినిమాతో కెరీర్ ప్రారంభించింది పూజిత పొన్నాడ. ఈ అమ్మడు తన అందంతో ఆకట్టుకుంది. ఆ తర్వాత నాగచైతన్య హీరోగా నటించిన ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది ఈ అందాల భామ. అయితే ఈ రెండు సినిమాల ద్వారా పూజితకు అంతగా గుర్తింపు దక్కలేదు. అయితే పూజితకు బాగా గుర్తింపు తీసుకొచ్చిన సినిమా ఏదంటే రంగస్థలం అని చెప్పుకోవచ్చు. ఈ సినిమాలో ఆది పినిశెట్టి ప్రియురాలు పద్మ పాత్రలో ఆమె అభినయం అందరినీ ఆకట్టుకుంది. ఆతర్వాత ఈ చిన్నదని వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ఆ తర్వాత రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, కల్కి, వేర్ ఈజ్ వెంకట లక్ష్మి, రన్, మిస్ ఇండియా, కథ కంచికి మనం ఇంటికి, ఓదెల రైల్వే స్టేషన్ తదితర సినిమాల్లో నటించింది పూజిత. అలాగే రవితేజ రావణాసుర సినిమాల్లో మరో కీలక పాత్ర పోషించింది. అయితే ఎందుకోకానీ ఈ ముద్దుగుమ్మ క్రేజ్ మాత్రం రావడం లేదు. ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తోన్న హరిహర వీరమల్లు సినిమాలో పూజిత కూడా కనిపించనుందని తెలుస్తోంది. అలాగే ఓ తమిళ సినిమాలోనూ నటిస్తోందీ అందాల తార. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు కుర్రాళ్లను కవ్విస్తున్నాయి. తన గ్లామర్ ఫోటోలతో అభిమానులను ఆకర్షిస్తుంది. తాజాగా ఈ చిన్నది చీరకట్టులో కొన్ని ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోలో ఏ ఎంతో వయ్యారంగా ఫోజులిచ్చింది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com